DD9 వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, డిసెంబర్ 24, 2025

## నాణ్యత లోపం వల్లే
# చెక్ డ్యాంలు కూలిపోతున్నాయి

- చెక్ డాం నాణ్యతపైన సమగ్ర విచారణ జరిపిస్తాం
- నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపైన చట్టపరమైన చర్యలు
- ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



7 లో

నాణ్యత లోపం వల్లే మంథని మండలం అడవి సోమన్ పల్లి చెక్ డ్యామ్ కూలి పోయిందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. అడవి సోమన్ పల్లి చెక్ డ్యామ్ గత ప్రభుత్వంలో నిర్మించిందని, నాణ్యత లేకపోవ డంతోనే కూలిపోయిందన్నారు. సమగ్ర విచారణ చేపట్టి గ్రామస్తుల, ప్రత్యక్ష సాక్షుల సమక్షంలో నిజ నిర్ధారణ చేయాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం నిర్మించిన నాణ్యతలేని కాళేశ్వరం ప్రాజెక్ట్, మంథని నియోజకవర్గంలోని చెక్ డాంల వల్ల ఎన్ని పొలాలు బాగుపడ్డాయో, ఎవరు లాభపడ్డారు ప్రజలందరూ గమనిస్తున్నారన్నారు.

-మంథని, (డిడి 9 వార్త)





## అనుకున్న సమయానికి
# మేడారం పనులు పూర్తి చేస్తాం

### 200 సంవత్సరాలు చెక్కుచెదరకుండా అమ్మవార్ల పునరుద్ధరణ పనులు

- ఆదివాసి గిరిజనుల మనోభావాలు దెబ్బతినకుండానే పనులు పూర్తి
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

11 లో

మేడారం జాతర సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనులు రెండు వందల సంవత్సరాల కాలం పాటు చెక్కుచెదరకుండా ఉండేలా పనులు చేస్తున్నామని, అనుకున్న సమయానికి అన్ని పనులు పూర్తి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మొక్కిన మొక్కులు తీర్చే తల్లులను దర్శించుకోవడానికి మన రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి లక్షలాదిమంది భక్తులు మేడారం చేరుకొని అమ్మవార్ల దీవెనలు పొందుతున్నారని తెలిపారు. మంగళ వారం మంత్రి సీతక్కతోపాటు ఉన్నతాధికారులు కలిసి అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం మేడారంలోని హరిత హోటల్ లో సంబంధిత శాఖల ఉన్నత స్థాయి అధికారులతో, గుత్తేదారులతో మేడారం జాతర అభివృద్ధి పనుల పురోగతి కూలంకశంగా సమీక్షించి దిశా నిర్దేశం చేశారు.



ఏటూరునాగరం క్రైమ్, డీడీ 9 వార్త



## నరసింహావతారంలో
# భద్రాద్రి రామయ్య

- వైభవంగా అధ్యయనోత్సవాలు.. పురవీధుల్లో భక్తజన సందోహం
- స్వామివారిని దర్శించుకున్న పెనుగొండ పీఠాధిపతులు బాలస్వామిజీ
- నేడు వామనావతారంలో దర్శనమివ్వనున్న స్వామివారు

10 లో

## భద్రాద్రిలో ముక్కోటి సందడి

- వైభవంగా 'ఏరు' పండుగ, తెప్పోత్సవం ఏర్పాట్లు
- గోదావరి తీరాన ముస్తాబవుతున్న హంస వాహనం
- భక్తుల కోసం వసతులు
- 29న జలవిహారం తెప్పోత్సవం



2 లో




# భక్తులకు అసౌకర్యం కలగకుండా 'ముక్కోటి' బందోబస్తు నిర్వహించాలి

- రోడ్డు ప్రమాదాల నివారణకు నిత్యం వాహన తనిఖీలు చేపట్టాలి
- నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశం

10 లో




## సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు

**మంథని డిసెంబర్ 23 (డిడి 9 వార్త) ;**

భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త, సామాజికవేత్త, రచయిత, మాహాసాధ్వి "మాతా సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర నేటి సమాజానికి అన్వయింపు" అనే అంశంపై ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విద్యార్థినులకు రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తెలిపారు. హైదరాబాద్లోని సోమాజీగూడ ప్రెస్ క్లబ్ లో వ్యాసరచన పోటీలకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వాతంత్ర్యానికి ముందే మహిళల ఆత్మగౌరవానికి భంగం కలుగకుండా ఉండాలంటే విద్యతోనే సాధ్యమని మహిళలకు విద్యను ప్రధానం చేసిన మహనీయురాలు మాతా సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. అలాంటి మహనీయురాలి స్పూర్తిని పునికి పుచ్చుకుని మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎదగడానికి సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర నేటి సమాజానికి అన్వయింపు అనే అంశాన్ని ఎంచుకుని విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని సీఎస్బీ ఐఏఎస్ అకాడమీ వేదికగా తేది: 28122025 ఆదివారం రోజున మధ్యాహ్నం 2 గంటలకు పోటీలను నిర్వహించి, తేది: 03012026 సావిత్రిబాయి పూలే జయంతి రోజున బహుమతి ప్రధానం చేయనున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ డిగ్రీ కళాశాలల బీసీ లెక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో నిర్వహించే ఈ పోటీల విజేతలకు ప్రథమ బహుమతి రూ. 50వేలు, ద్వితీయ బహుమతి రూ. 25వేలు, తృతీయ బహుమతి రూ. 15 వేలు, ప్రోత్సాహక బహుమతులు ఐదుగురికి రూ. 5 వేల చొప్పున నగదును అందజేయనున్నట్లు తెలిపారు. వివరాలకు డా. బాల శ్రీనివాస్ 9491595813, నందకుమార్ 9492883648 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

# భద్రాద్రిలో ముక్కోటి సందడి

- వైభవంగా సాగుతున్న 'ఏరు' పండుగ, తెప్పోత్సవం ఏర్పాట్లు!
- గోదావరి తీరాన ముస్తాబవుతున్న హంస వాహనం
- భక్తుల కోసం ప్రత్యేక వసతులు, శాశ్వత మెట్ల నిర్మాణం
- 29 న జలవిహారం ( తెప్పోత్సవం )





**భద్రాచలం, డిసెంబరు 23 (డి డి9 వార్త)**

దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాచల పుణ్యక్షేత్రం వైకుంఠ ఏకాదశి మహోత్సవాలకు ముస్తాబవుతోంది. ఒకవైపు ముక్కోటి ఏకాదశి పనులు, మరోవైపు సంప్రదాయబద్ధంగా నిర్వహించే 'ఏరు పండుగ' ఏర్పాట్లు పట్టణంలో ఆధ్యాత్మిక సందడిని పెంచుతున్నాయి. దేవస్థానం అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నారు.

**గోదావరి తీరాన పర్యాటక హంగులు**

ముక్కోటి ఉత్సవాల సందర్భంగా గోదావరి నదీ తీరానికి వచ్చే భక్తులు, పర్యాటకుల సౌకర్యార్థం ఈసారి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. గత ఏడాది తరహాలోనే ప్రకృతిసిద్ధమైన వెదురు బొంగులు, తడికలతో తాత్కాలిక విడిది గదులను సిద్ధం చేస్తున్నారు. అయితే, ఈసారి పర్యాటకులు నదీ తీరానికి చేరుకోవడానికి ఇబ్బంది కలగకుండా శాశ్వత ప్రాతిపదికన మెట్లను నిర్మిస్తుండటం విశేషం.

**జలవిహారానికి సిద్ధమవుతున్న 'హంస వాహనం'**

ఈ నెల 29న అత్యంత వైభవంగా నిర్వహించే శ్రీ సీతారామచంద్రస్వామి వారి తెప్పోత్సవం కోసం హంసాలంకృత తెప్పను లాంచీపై సిద్ధం చేస్తున్నారు. భక్తులు స్వామివారి జలవిహారాన్ని తిలకించేందుకు వీలుగా నదీ తీరంలో ప్రత్యేకంగా ర్యాంపు నిర్మాణం చేపడుతున్నారు. అలాగే, పర్యాటకుల వినోదం కోసం ఈసారి నాలుగు బోట్లను అందుబాటులో ఉంచుతూ ప్రత్యేక బోటింగ్ పాయింట్‌ను ఏర్పాటు చేశారు.

**ఉత్తర ద్వార దర్శనానికి ముస్తాబు**

వైకుంఠ ఏకాదశి నాడు భక్తులకు అత్యంత ప్రీతిపాత్రమైన ఉత్తర ద్వార దర్శనం కోసం ఆలయ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా ఉత్తర ద్వారానికి వార్నిష్ పనులు, రంగులు వేసే ప్రక్రియ ప్రారంభమైంది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూలైన్లు, బారికేడ్ల ఏర్పాటుపై అధికారులు సమీక్ష నిర్వహిస్తున్నారు. భద్రాద్రి మాడ వీధులు ప్రస్తుతం జై శ్రీరామ్ నామ స్మరణతో మారుమోగుతున్నాయి.

## లద్నాపూర్ గోదా రంగనాయక స్వామి ఆలయంలో చోరీ

**మంథని డిసెంబర్ 23 (డిడి 9 వార్త)**

పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గంలోని లద్నాపూర్ గ్రామంలో ఉన్న శ్రీ గోదా రంగనాయక స్వామి ఆలయంలో దొంగలు చోరీకి పాల్పడ్డారు. ఆలయంలోని హుండీని పగలగొట్టి అందులో ఉన్న నగదును దోచుకెళ్లారు.

సోమవారం మధ్యాహ్నం సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు సమాచారం. సాయంత్రం ఆలయానికి వచ్చిన అర్చకులు హుండీ పగిలి ఉండటాన్ని గమనించి గ్రామస్తులకు సమాచారం అందించారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలన చేపట్టారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో ఉన్న సీసీటీవీ కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలిస్తూ దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ ఘటనతో గ్రామంలో ఆందోళన వాతావరణం నెలకొంది.

# జాతీయ పీసా మహోత్సవం

- సెమీఫైనల్‌లో తెలంగాణ కబడ్డీ జట్టు
- భద్రాచలం ఐటీడీఏ స్టాళ్లకు విశేష స్పందన
- 10కే రన్‌లో 6వ స్థానం







**భద్రాచలం, డిసెంబర్ 23 (డిడి9 వార్త)**

జాతీయస్థాయి పీసా మహోత్సవాల్లో భాగంగా విశాఖపట్నంలో నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్రం తరఫున భద్రాచలం ఐటిడిఏ ఆధ్వర్యంలో క్రీడాకారులు, గిరిజన మహిళల స్టాల్స్‌తో పాల్గొనడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. భారత ప్రభుత్వ పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ న్యూఢిల్లీ కార్యాలయం జాయింట్ సెక్రెటరీ ముక్తా శేఖర్ ఆదేశాల మేరకు ఈ ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

విశాఖపట్నం అక్కయ్యపాలెం పోర్టు స్టేడియంలో జాతీయ పీసా మహోత్సవాలను జ్యోతి సురేఖ వెన్నం, ముక్తా శేఖర్, ఏపీ పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శశి భూషణ్ కుమార్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి మైలారపు శ్రీకృష్ణ తేజ ప్రారంభించారు.

ఈ మహోత్సవాల్లో భద్రాచలం ఐటిడిఏ ఆధ్వర్యంలో గిరిజన మహిళలు తయారు చేసిన సంప్రదాయ వంటకాల స్టాల్, కోయ సంస్కృతికి సంబంధించిన హ్యాండీక్రాఫ్ట్స్ స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కేంద్ర పంచాయతీరాజ్ శాఖ ప్రతినిధులు, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర ప్రతినిధులు స్టాల్స్‌ను సందర్శించి గిరిజన వంటకాలు రుచి చూసి, క్రాఫ్ట్స్ వస్తువులను కొనుగోలు చేశారు.

జాతీయస్థాయి గిరిజన కబడ్డీ లీగ్‌లో తెలంగాణ పురుషుల జట్టు మహారాష్ట్రపై 53-45, ఛత్తీస్‌గఢ్‌పై 47-38తో విజయం సాధించగా, మధ్యప్రదేశ్‌పై 27-33తో ఓటమి చవిచూసింది. ఆఖరి లీగ్ మ్యాచ్‌లో రాజస్థాన్‌పై 46-42తో గెలిచి సెమీ ఫైనల్‌కు అర్హత సాధించింది. డిసెంబర్ 23న జరిగే మొదటి సెమీ ఫైనల్‌లో జార్ఖండ్‌తో తెలంగాణ జట్టు తలపడనుంది.

అదేవిధంగా జాతీయస్థాయి 10కే రన్ పోటీల్లో తెలంగాణ ఆరో స్థానం సాధించినట్లు రాహుల్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, పరిపాలన అధికారి సున్నం రాంబాబు, ట్రైబల్ వెల్ఫేర్ స్పోర్ట్స్ ఆఫీసర్ జ్యోతి, ఎఫ్ఆర్ డీడీ సుభాష్ చంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కళాతోరణం ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆవిర్భావం

**డిడి9వార్త / పెద్దపల్లి డిసెంబర్ 24:**

పెద్దపల్లి జిల్లా నేడు కళలు కళాకారులు ప్రజా జీవనంలో ఈ సమాజంలో ఎంత ప్రాముఖ్యత సంపాదించుకుందో మీ అందరికీ తెలిసిన విషయమే ఇలాంటి సమయంలో ఇవాళ సోషల్ మీడియా మాధ్యమా వేదికలు అందుబాటులో ఉండి వారిలో ఉన్న కలని ప్రదర్శించుకోవడానికి ఒక గొప్ప అవకాశం గా మారిన తరుణంలో వాటిని సరైన దిశగా ప్రపంచ ప్రజల ముందుకి వెళ్లడానికి మన పెద్దపల్లి జిల్లాలో ఉన్న ప్రతి కళాకారుడికి ఒక వేదికను కల్పించి వారిలోని ప్రతిభకు గుర్తించి తెలంగాణ షార్ట్ ఫిలిం ప్రొడ్యూసర్ వెల్ఫేర్ అసోసియేషన్ పెద్దపల్లి శాఖ వారు ఈ రంగంలో వస్తున్న అనేకమైన




సమస్యలు ఇక్కట్లు ఇబ్బందులు లేని విధంగా పనిచేయడం కోసం కళాతోరణం ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ "పెద్దపెల్లి జిల్లా" నిరంతరం పనిచేయడం కోసం మీ ముందుకి వస్తుంది . ఈరోజు మన జిల్లాలో ఉన్న ప్రతి పల్లెలో ప్రతి మూలలో ఉన్న కళాకారుని తీసుకువచ్చి ఈ సంఘాన్ని బలోపేతం చేయడం కోసం ఇవాళ మన జిల్లాలో ఉన్న కళాకారులందరి కోసం తాత్కాలికంగా అద్వైజరీ కమిటీ లో మన పెద్దలు దామెర శంకర్ , దయానంద్ గాంధీ , పిస్ అమరేందర్ మరియు సిహెచ్ ఉపేందర్ సూచనలు పాటిస్తూ కన్వీనర్ గా అమేజింగ్ స్టార్ అశోక్ వేముల, కో కన్వీనర్స్ గా (గర్రెపల్లి )నుండి ఆంజనేయులు, (సుల్తానాబాద్)నుండి దాసరి కుమార్, (పెద్దపెల్లి) నుండి బొద్దుపల్లి రామ్మూర్తి, (గోదావరిఖని) నుండి జక్కని శ్రీలత, మేకల శ్రీకాంత్, నగునూరి విజయ్, బడికెల గణేష్ మరియు దామెర రాజేష్, (కమాన్పూర్) నుండి మేకల మారుతి, (మంథని) నుండి రోయ్ వేణుగోపాల్ ను నియమించుకొని జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి కళాకారుడికి ఈ సంఘంలో బాధ్యులనుగా చేసి వారందరి ప్రతిభను ప్రపంచాన్ని చాటి చెప్పడం కోసం ఈ యొక్క తాత్కాలిక కమిటీతో త్వరలో పూర్తిస్థాయిలో సంఘం నిర్మాణం చేసుకొని ముందుకు వెళ్లడానికి నిర్ణయించుకోవడం మైనదని సంతోషంతో సమస్త కళాకారులకు కళా పోషకులకు మరియు ప్రజలకు తెలియజేస్తున్నాము.

# బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్ 23:**

మహబూబాబాద్ పరిధి రాజుల్ పేటలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వసతి గృహాన్ని కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు, స్టోర్ గది, కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, టాయిలెట్స్, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు.తాజా కూరగాయలు, నిత్యవసర వస్తువులు నాణ్యత పక్కాగా పాటించాలని, భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు వహిస్తూ ఉండాలన్నారు. శీతకాల నేపథ్యంలో పిల్లలకు డైట్ మెనూ ప్రకారం వేడివేడి ఆహారాన్ని అందించాలని, రాత్రివేళలో పిల్లలకు చలి తీవ్రతను



తట్టుకునే విధంగా ఏర్పాట్లు, సౌకర్యాలు కల్పించాలని, వేడి నీరు అందించాలని సూచించారు. వ్యక్తి గత పరిశుభ్రత పాటించడానికి పిల్లలకు అవగాహన కల్పించడం ద్వారా మానసిక, ఆరోగ్య సంరక్షణ ఉంటుందని, తద్వారా పిల్లలు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అభ్యసించడం జరుగుతుందని అన్నారు. నూతన టెక్నాలజీ వినియోగించి పరీక్షలకు సిద్ధమయ్యే విధంగా ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు కృషి చేయాలని ప్రత్యేక తరగతులు నిర్వహించాలని తెలిపారు, స్టడీ అవర్లో ఉన్న పిల్లలతో స్వయంగా మాట్లాడి విద్య సామర్థ్యాలను పరిశీలించారు. ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు వారి పరిధిలో గల సంక్షేమ వసతి గృహాలను, పాఠశాలలను నిత్యం సందర్శించాలని సూచించారు. విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత, ప్రత్యేక శ్రద్ధ వహించి నిత్యం తనిఖీలు నిర్వహించి నివేదికలు సమర్పించాలని తెలిపారు.

ఈ పర్యటనలో ఆయన వెంట స్థానిక ప్రిన్సిపల్, సిబ్బంది ఉన్నారు.

# ప్రజా సమస్యలపై... పెద్దదిక్కు గ సర్పంచు..!!

- **కొత్తసర్పంచు ప్రవళిక-గున్నుకి సమస్యలతో స్వాగతం,,,**
- **నర్సింగాపురం ప్రధాన రోడ్డుపై గుంతకు మరమ్మత్తులు,,**
- **ఆరవ వార్డు నల్లావద్ద గుంత మరమ్మత్తులు,,**
- **కొత్తగా ఎన్నికైన మరుసటిరోజ ప్రజాసమస్యలపై దృష్టి,**

**ఏటూరునాగారం క్రైం డిడి9 వార్త డిశంబర్ 23**

కొత్తగా ఎన్నికైన తాడ్వాయి హర్పంచుకు నర్సింగాపురం ప్రజలు సమస్యలతో స్వాగతం పలికారు, ప్రమాణస్వీకారం సోమవారం చేశారు కొట్టెం ప్రవళిక గున్ను మరుసటి రోజున మంగళవారం తాడ్వాయి జి పిలోని నర్సింగాపురం ప్రధానరోడ్డుకు తాగునీటిని పట్టుకునే నల్లావద్ద గుంతపడింది చాలామంది అదుపుతప్పి పడుతున్నారు ఇంతకాలు ఈసమస్యను అధికారులు, ఇంకెవరు పట్టించుకోలేదు ఈసమస్యను కొత్తసర్పంచు దృష్టికి గ్రామస్తులు తెచ్చారు, స్పందించిన సర్పంచు ఏడవ వార్డునెంబర్ శ్రావన్, యూత్ సబ్యులు కూలీలతొ అక్కడకు వచ్చారు అ కందకంలో కంకర రాళ్లు వేయించి పూడిపించారు, మళ్లీవర్షం నీళ్లుపోకుండా సిమెంటుతొ ప్లాస్టిక్ చేయించారు, ఈవిషయం మండలకేంద్రం, ఇందిరానగరం, నర్సింగాపురం అంతా తెల్సింది కొత్త హర్పంచు అప్పుడె ప్రజాసమస్యలపై దృష్టి పెట్టడం ఎంతోబాగుందని హర్షంవ్యక్తం చేస్తున్నారు, చిన్నవయస్సులొ ఉన్నప్పటికి పెద్దమనస్సుతోసమస్యలనుపట్టించుకోవడం అంటె ఆశా,మాసి కాదంటున్నారు, రాజకీయరంగంలొ ఎంతొ అనుభవం ఉండాలె, ఆర్థికంగా ఉండాలె అప్పుడె ప్రజాసమస్యలను పట్టించుకుంటారు, అని అంటారు కాథా కొత్తగా ఎన్నికైన తాడ్వాయి సర్పంచు ప్రవళికగున్నుకు ఎలాంటివి పైన తెలిపినవి తెలవవు కాని ముందడుగు వేయాలి ప్రజల్లో నిలవాలి అనే ఆలోచన కలదని ఈపనులు చేయించి ప్రజల మన్ననలు పొందుతున్నారు, కొత్తసర్పంచుకు ఏడవ వార్డుసబ్యులు, యూత్ సబ్యులు కూడా పనుల్లో చేదోడు, వాదోడుగా సేవలను అందించారు, మండలకేంద్రంలోనే ఇన్ని సమస్యలు ఉంటె అధికారుల కార్యాలయాలకు కూతవేటు దూరంలోనే ఈగ్రామాలు ఉన్నాయి అధికారులు ఏం చేసినట్లు, ఏం పట్టించుకున్నట్లని ప్రజలు అంటున్నారు,





# జీవో 252 ను వెంటనే సవరించాలి

- **టీడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా వ్యవస్థాపకులు మిద్దెల సత్యనారాయణ**




**డిడి9 వార్త డిసెంబర్(23) రంగారెడ్డి జిల్లా బ్యూరో**

తెలంగాణ మీడియా అక్రెడిటేషన్ రూల్స్2025'ను ఖరారు చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 252 తప్పుల తడకగా, జర్నలిస్టులకు అన్యాయం జరిగేటట్టు ఉందని, ఈ జీవోను పూర్తిగా మరోసారి సమీక్షించి సవరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రంగారెడ్డి జిల్లా వ్యవస్థాపకులు మిద్దెల సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ జీవో కేవలం కొద్ది మంది జర్నలిస్టులకే మేలు చేసి మెజారిటీ జర్నలిస్టులకు కీడు చేసేదిగా ఉందని, పూర్తిగా పని చేసే జర్నలిస్టులకు వ్యతిరేకంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు ఇవ్వడానికి ప్రభుత్వం ఆగమేఘాల మీద తీసుకువచ్చిన ఈ జీవో చిన్న పత్రికలను చిదిమేస్తూ మూలిగే నక్క మీద తాటి కాయ పడ్డట్టు చేసిందని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం జారీ చేసిన జీవో 239 కంటే ఈ జీవో అధ్వాన్నంగా ఉందని అన్నారు రెండు సంవత్సరాలుగా కమిటీల పేరుతో కాలయాపన చేసినా ప్రభుత్వం చివరికి చిన్న పత్రికల నోట్లో మట్టి కొట్టే విధంగా రూల్స్ తయారు చేశారని దుయ్యబట్టారు ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఈ జీవోను రద్దు చేయాలని, లేదంటే సవరించాలని ఆయన డిమాండ్ చేశారు లేనిపక్షంలో జర్నలిస్టుల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని తెలిపారు ఎన్నికల హామీల నేపథ్యంలో జర్నలిస్టుల సంక్షేమ నిధి కోసం 100 కోట్ల కేటాయిస్తామని అదే విధంగా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరిస్తామని జర్నలిస్టుల పెన్షన్ స్కీమ్ హెల్త్ కార్డుల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డు లో కూడా భారీగా కోత విధించే స్థితిలో రాష్ట్ర ప్రభుత్వ ఉందని ఈ జీవోను వెంటనే సవరించాలని, లేదంటే జిల్లా వ్యాపితంగా జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు..

# టీటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రామారావు

- **ప్రతిపాదనలు పంపిన జిల్లా అధ్యక్షుడు సర్వర్ అహ్మద్**
- **ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర నాయకులు మణిపాల్ రెడ్డి**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా వాజేడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధర్మవరంలో స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న పోశెట్టి రామారావును తెలంగాణ టీచర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ నియమించడం జరిగింది. ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా తెలంగాణ టీచర్స్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ సర్వర్ అహ్మద్ మాట్లాడుతూ.. పోశెట్టి రామారావు



టి.టి.యు సంఘానికి చేసిన సేవలు నిబద్ధత సంఘ కార్యాచరణలో చూపిన చురుకుదనం మరియు సమర్పణ భావాన్ని పరిగణలోనికి తీసుకొని తెలంగాణ టీచర్స్ యూనియన్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించామన్నారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా పక్షాన రాష్ట్ర కమిటీ అధ్యక్షులు మణిపాల్ రెడ్డి గారికి, ఆదర్శన్ రెడ్డి కి సర్వర్ అహ్మద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## మొక్కజొన్న పంటను క్షేత్ర సందర్శన చేసిన ఏడిఏ

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 22:**

మొక్కజొన్న సాగు లో రైతులు రసాయనిక ఎరువులను మితంగా వాడాలని ఏడీఏ శ్రీనివాసరావు రైతులకు సూచించారు. గార్ల మండలంలోని సీతంపేట గ్రామంలో పి ఎస్ బి సహాయంతో సాగుచేసిన మొక్కజొన్న పంటను క్షేత్ర సందర్శన చేశారు. జీవన ఎరువులు ఎన్పీ కే పాస్పోర్ట్ బ్యాక్టీరియాను వినియోగించడం ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించవచ్చు అని ఏడిఏ పేర్కొన్నారు. ఏవో రామారావు రైతులు పాల్గొన్నారు.

# గ్రామాల్ని నాశనం చేస్తున్న బెల్ట్ షాపులు.. మద్యం మాఫియా హవా..!

- **వైన్స్ అండతో బెల్ట్ షాపుల దందా... ఎక్సైజ్ మౌనమెందుకు?**

**కన్నాయిగూడెం, డిసెంబర్ 23, డిడి9వార్త :**

గుర్రేవుల గ్రామాల తో పాటు కన్నాయిగూడెం మండలంలోని పలు గ్రామాల్లో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులు జోరుగా కొనసాగుతూ మద్యం ఏరులై పారుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతి గ్రామానికి మెడికల్ షాప్ ఉందో లేదో గానీ, వీధికొక బెల్ట్ షాప్ ఉందంటే అతిశయోక్తి కాదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడో ఎన్నికల సమయంలో లేదా అరుదుగా నామమాత్రపు చర్యలు తీసుకుంటున్న ఎక్సైజ్ శాఖ, ఆ తరువాత బెల్ట్ షాపుల నిర్వాహకులకు సహకరిస్తు న్నట్లుగా వ్యవహ రిస్తోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.




**ప్రోత్సహిస్తున్న వైన్స్ నిర్వాహకులు...**

కన్నాయిగూడెం మండల కేంద్రంలోని మసీదు సమీపంలో బెల్ట్ షాపులు,తహశీల్దార్ కార్యాలయంలో సమీపంలో బెల్టు షాపులు జోరుగా కొనసాగుతున్నాయి. ఈ బెల్ట్ షాపుల నిర్వాహకులు వైన్స్ షాపుల నుంచి ద్విచక్ర వాహనాలపై మద్యం తరలిస్తున్నట్లు సమాచారం. అధిక ధరలకు విక్రయిస్తున్నప్పటికీ వినియోగదారులు బెల్ట్ షాపుల నుంచే మద్యం కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ అక్రమ వ్యాపారానికి వైన్స్ నిర్వాహకులు కొండంత అండగా నిలుస్తూ "మీ దగ్గరకు ఎవరూ రారు... మేమే చూసుకుంటాం" అంటూ భరోసా ఇస్తున్నా రన్న ఆరోపణలు ఉన్నాయి. ఇందుకు ప్రతిఫలంగా ఒక్కో బీరు, మద్యం సీసాపై రూ.10 నుంచి రూ.30 వరకు వసూలు చేస్తున్నారని, బెల్ట్ షాపులు వినియోగదారుల నుంచి ఒక్కో సీసాకు రూ.30 నుంచి రూ.50 వరకు వసూలు చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**ఇళ్లలోనే విచ్చలవిడిగా బెల్ట్ షాపులు...**

ఒకప్పుడు గ్రామానికి రెండు మూడు బెల్ట్ షాపులు రహస్యంగా నడిచేవి. ప్రస్తుతం మాత్రం అవి విచ్చలవిడిగా కొనసాగుతూ ఏకంగా ఇళ్లలోనే మద్యం అమ్మకాలు జరుపుతున్నాయి. ఏ రాత్రి వెళ్లినా మద్యం లభిస్తుండటంతో గ్రామాల్లో సామాజిక సమస్యలు పెరుగుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అప్పుడప్పుడూ ఆబ్కారీ శాఖ చేపడుతున్న దాడులు కేవలం నామమాత్రంగానే ఉండటంతో అధికారులు కన్నెత్తి చూడడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు అక్రమ బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకుంటారా? లేక ఇదే పరిస్థితి కొనసాగుతుందా? అన్నది వేచి చూడాల్సి ఉంది.

## నూతన సి సి రోడ్డుకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే పాయం..

- **ప్రజా సంక్షేమం కోసం నిరంతరం అభివృద్ధి పనులు కొనసాగుతాయని వెల్లడి..**

**మణుగూరు.డిసెంబర్23 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని మటన్ మార్కెట్ వద్ద మంగళవారం నాడు నూతన సి సి రోడ్డు నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన భూమి పూజ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ..పట్టణాభివృద్ధి దిశగా, మౌళిక సదుపాయాల విస్తరణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. కొత్తగా సి సి రోడ్డు నిర్మాణంతో మార్కెట్ ప్రాంతంలో వ్యాపారస్థులకు, ప్రజల రాకపోకలకు మరింత సౌకర్యవంతంగా మారతాయని అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతాయని ఎమ్మెల్యే తెలిపారు. తమ సమస్యలను విని అడిగినవెంటనే సి సి రోడ్డు మంజూరు చేసినందుకు మటన్ మార్కెట్ వ్యాపారస్తులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మున్సిపాలిటీ కమిషనర్ ప్రసాద్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏ ఈ అరుంధతి, ముస్లిం మైనారిటీ అధ్యక్షులు ఎమ్ డి. రహీమ్ పాషా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షుడు శివ సైదులు,శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, స్థానిక ప్రజా ప్రతినిధులు,అధికారులు,వ్యాపారస్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.



# పట్టపగలే ఇసుక అక్రమ డంపింగ్.. నిద్రవ్యవస్థలో రెవెన్యూ శాఖ

- **క్వారీలను రద్దు చేయాలని తహసీల్దార్‌కు ఆదివాసి సంఘాల వినతి...**

**డిసెంబర్ 23 డిడి 9 వార్త వెంకటాపురం.**

ఏజెన్సీ ప్రాంతాల్లో చట్టాలను తుంగలో తొక్కి, నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తూ, అక్రమంగా డంపింగ్ చేస్తున్న క్వారీలను తక్షణమే రద్దు చేయాలని ఆదివాసి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం వెంకటాపురం మండల తహసీల్దార్‌కు వివిధ ఆదివాసి సంఘాల ప్రతినిధులు వినతి పత్రం సమర్పించారు. గిరిజన సహకార సంఘాలకు (సొసైటీలకు) మంజూరైన ఒంటిచింతల, అబ్బాయిగూడెం, మొర్రవానిగూడెం, వీరభద్రవరం క్వారీల్లో పీసా చట్టం, బైలా నిబంధనల ప్రకారం స్థానిక ఆదివాసులకే ఉపాధి కల్పించాలి. కానీ, దీనికి విరుద్ధంగా రైజింగ్ కాంట్రాక్టర్లు యంత్రాలతో ఇసుకను తోడేస్తున్నారు. పట్టపగలే భారీ యంత్రాలతో నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను డంపింగ్ చేస్తున్నా, రెవెన్యూ అధికారులు పట్టించుకోవట్లేదని నాయకులు ఆరోపించారు. పలుమార్లు ఫిర్యాదు చేసినా స్పందన లేకపోవడం వెనుక అధికారుల అండదండలు ఉన్నాయని వారు విమర్శించారు. జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ జరిపి, అక్రమాలకు పాల్పడుతున్న క్వారీలను రద్దు చేయాలని కోరారు. లేనిపక్షంలో ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో అక్రమ ఇసుక రవాణాను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘ రాష్ట్ర అధ్యక్షులు పూనెం రామచంద్రరావు, గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి, తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు సిద్ధబోయిన సర్వేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్, కార్యదర్శులు కూచింటి చిరంజీవి, చింత సోమరాజు మరియు ఇతర నాయకులు తాటి లక్ష్మణరావు, మునేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# క్రీస్తు బోధనలు మానవాళి శాంతికి మూలకారకాలు

- **యేసుక్రీస్తు ప్రేమ త్యాగం గొప్పది**
- **అన్ని మతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది**
- **క్రైస్తవ క్యాలెండర్ ఆవిష్కరణలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**మంథని, డిసెంబర్ 23 (డిడి 9 వార్త):**

క్రీస్తు బోధనలు మానవాళి శాంతికి మూలకారకాలని, యేసుక్రీస్తు ప్రేమ త్యాగం గొప్పవని ఆయన బోధనలు అందరూ అనుసరించదగినవని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం మంథని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంథని పట్టణంలోని సీయోను ప్రార్థన మందిరం ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అన్ని మతాల వారి అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడిఉందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో పరమత సహనం పెంపొందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఆయన వివరించారు. క్రైస్తవ సోదర, సోదరీమణులందరికీ ముందస్తుగా క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. శాంతి, జాలి, కరుణ, దయ, ప్రేమ త్యాగం వంటి పదాలకు నిదర్శనం క్రీస్తు అని ఆయన తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో ప్రతి ఒక్కరు పండుగ జరుపుకోవాలని ఆయన సూచించారు. యేసు క్రీస్తు జన్మ పవిత్రమైనదని, క్రిస్మస్ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్, సీయోను ప్రార్థన మందిరం పాస్టర్లు దూడ మహేష్, మంథని మార్క్, అజ్మీరా దయారాజు, కలువల శామ్యూల్, సంఘ పెద్దలు ఎంకే జోసఫ్, రామగిరి కుమార్, అందే రమేష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.







# స్వాగతం పలుకుతున్న గ్రామ సమస్యలు

**చిట్యాల డిసెంబర్ 23**
**( డి డి 9 వార్త)**

చిట్యాల మండల కేంద్రంలో పంచాయతీ ఎన్నికల సంగ్రామం ముగిసింది. నువ్వా నేనా అంటూ పోటాపోటీగా సాగిన సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసి సోమవారం నుంచి కొత్త పాలక వర్గాల చేతుల్లోకి గ్రామ పాలన పగ్గాలు వెళ్లాయి . 2024 ఫిబ్రవరిలో పంచాయతీల పాలకవర్గాల గడువు ముగియగా.. అప్పటి నుంచి పలు కారణాలతో ఎన్నికలు వాయిదా పడ్డాయి. ఎట్టకేలకు డిసెంబర్ 11 నుంచి 17 వరకు మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు ముగిసి, దాదాపు 22 నెలల తర్వాత పంచాయతీల్లో కొత్త పాలకవర్గాలు కొలువు తీరగా..వారికీ గ్రామల్లోని సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు కొత్త సర్పంచ్లకు సవాలుగా మారనుండగా ఎన్నికలలో చేసిన వాగ్దానాలలో చిట్యాల మండల కేంద్రంలోని నూతన రామాలయ నిర్మాణం, వారాంతపు సంతలో రోడ్లపై వాహనాల, పాదచారుల రద్దీ నియంత్రణ, వారాంతపు సంత లో సౌకర్యాల కల్పన, మురుగు కాలువల నిర్మాణం, నిర్వహణ, నూతన బస్టాండ్



ప్రారంభం,బస్సులు బస్టాండుకు వెళ్లే దిశగా చౌరవ పాఠశాలలకు దగ్గరగా ఉన్న మద్యం దుకాణాల తరలింపులో ప్రతేక్య చౌరవ చిట్యాల ప్రధాన కూడలిలో మల, ముత్రశాలల నిర్మాణం ఈ సమస్యలన్నీ కొత్త పాలకవర్గానికి భారంగా మారనుండగా, వాటిని ఎలా పరిష్కరిస్తారోనని సర్వత్రా చర్చ సాగుతోంది.

# ఖమ్మంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పర్శ ఓదెలు నియామకం

**మంథని, డిసెంబర్ 23 (డిడి 9 వార్త);**

ముత్తరాం మండలం ఖమ్మంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ శాఖ అధ్యక్షునిగా పర్శ ఓదెలును నియమించారు. ఐటీ, ఇండస్ట్రీస్ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర టీపీసీసీ జనరల్ సెక్రటరీ యువజన నాయకులు దుద్దిళ్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ సమక్షంలో పర్శ ఓదెలు గారికి అధికారికంగా నియామక పత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో ముత్తరాం మండల కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షులు అల్లం కుమారస్వామీ, కమాన్‌పూర్ ఏఎంసీ మార్కెట్ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య,



కమాన్‌పూర్ ఏఎంసీ డైరెక్టర్ జాగరి సమ్మయ్య, ఖమ్మంపల్లి గ్రామ శాఖ ఉపాధ్యక్షులు సోమిశెట్టి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పర్శ ఓదెలు పార్టీ బలోపేతానికి, గ్రామస్థాయి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

# నేడు మేడారంలో దర్శనాలు లేవు..!!

- **కొత్తగద్దెలపై ప్రత్యేకపూజలు నిర్వహన,,**
- **పూజారుల సంఘం అద్వర్యంలో గద్దెలపై ప్రతిష్ట,**
- **భక్తులకు ఉదయం 7 నుంచి మద్యాహ్నం 11 దాక పూజలు లేవు,,,**
- **అధికారులు,,భక్తులు గమనించగలరు,,,**



**ఏటూరునాగారం క్రైం**
**డిడి9 వార్త డిశంబర్ 23**


నేడు మేడారంలో భక్తులకు దేవతల దర్సనాలు లేవని పూజారులు తెలిపారు, ఉదయం 7 గంటల నుంచి మద్యహ్నం 11 గంటల దాక పూజలు లేవని పూజారుల సంఘం తెలిపారు ఆ సంఘం అద్యక్షులు సిద్దబోయిన జెగ్గారావు అద్వర్యంలో పూజారులు సమావేశమైనారు ఈవిషయంపై చర్చించి నిర్ణయం తీసుకున్నారు ఈవిషయాన్ని ఎండొమెంట్ అధికారులు, జిల్లా అధికారుల దృష్టికి తెలిపారు, ఈకార్యక్రమంలొ పూజారులు మునెందర్ కృష్ణ, రమేష్ స్వామి, రాణారమేష్, జనార్ధన్ ,భజంగారావు, తదితరులు

**పగిడిద్దరాజు,గోవిందరాజు గద్దెలపై పూజలు,,!!**

మేడారంలొ కొత్తగానిర్మించిన పగిడిద్దరాజు, గోవిందరాజు గద్దెలపై ప్రత్యేక పూజలు ఉంటాయిగద్దెలచుట్టునిషేదంవిధించినట్లు తెలిపారు పూజారుల సంఘం ఆద్వర్యంలొ పగిడిద్దరాజు ప్రదానపూజారులు, పెనకవంశస్తులు, గోవిందరాజు ప్రధానపూజారులు కాకవంశస్తులు ప్రధానపూజారులు ఈపూజలను నిర్వహిస్తారు, మేడారంలొ నేడు పండుగ వలెనె పూజలు నిర్వహించనున్నారు,మేడారంతొ పాటుచుట్టుపక్కలగ్రామాల గీరిజనులు హజరుకానున్నారు,

# మాజీ సర్పంచులకు పెన్షన్ ఇవ్వాలి

- **మాజీ సర్పంచ్ ల ఫోరం కార్యవర్గ సభ్యులు మేకల మహేందర్**



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

తెలంగాణ రాష్ట్రంలోని మాజీ సర్పంచులకి ప్రభుత్వం గౌరవ పెన్షన్ ఇచ్చి గౌరవించాలని మాజీ సర్పంచ్ల ఫోరం కార్యవర్గ సభ్యులు అడవిరంగపూర్ మాజీ సర్పంచ్ మేకల మహేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సర్పంచులు అభివృద్ధి కోసం అప్పులు చేసి అభివృద్ధిచేస్తే చేసిన బిల్లులు సంవత్సరాలు గా రాక అప్పులపాలయ్యారని అన్నారు. అప్పులు భరించలేక కొంతమంది సర్పంచులు ఆత్మ హత్యలు చేసుకున్నారని అన్నారు. కొన్ని కుటుంబాలు గ్రామాలలో ఉండకుండా పట్టణాలకు వలసలు వెళ్లారు. మాజీ సర్పంచులకు గత ప్రభుత్వంలో పనులు చేసిన బిల్లులు ఇంతవరకు ఇప్పటి ప్రభుత్వం కూడా ఇంకా చెల్లించలేదన్నారు. ఇప్పటి కైనా ప్రభుత్వం పూర్తిగా పెండింగ్ బిల్లులు చెల్లించాలన్నారు. ఈ ప్రభుత్వం మేనిపెస్టో లో ఇచ్చిన హామీలో మాజీ సర్పంచులకు పెన్షన్ని ఇస్తామని రేవంత్ రెడ్డి సర్కారు అందన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ రాష్ట్ర మాజీ సర్పంచులకు గౌరవంగా పెన్షన్ ఇవ్వాలన్నారు. మాజీ సర్పంచుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకొని అండగా నిలబడాలని ప్రభుత్వాన్ని కోరారు.




# ప్రతి ఒక్కరు బాల్య వివాహ నిషేధిత చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- **చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్,**
- **డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామి దాస్**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి అని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామి దాస్ పేర్కొన్నారు. మంగళవారం జాతీయ, రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థల ఆదేశాలను అనుసరించి, ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యర్యంలో"బాల్ వివాహ్ ముక్త్ భారత్ "ప్రచారంలో భాగంగా వెంకటాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ , డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామి దాస్ పాల్గొని మాట్లాడారు.బాల్య వివాహ నిషేధిత చట్టం గురించి,పోక్సో చట్టం గురించి,విద్య హక్కు చట్టం గురించి, ర్యాగింగ్ చట్టం గురించి,మోటార్ వెహికల్ చట్టం గురించి వివరించారు. అలాగే ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగిన సమాచారం ఇవ్వాలని అదేవిదంగా ఉచిత న్యాయ సహాయానికి టోల్ ఫ్రీ నెంబర్ 15100 కి కాల్ చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయురాలు రాధిక,మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎఫ్ ఎల్ ఎస్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

- **ఎఫ్ ఎల్ ఎన్ లో భాగమే ఎఫ్ ఎల్ ఎస్**
- **స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ బండి సురేష్**
- **తరగతి గదిలో ఎఫ్ ఎల్ ఎస్ అన్వయింపజేయాలి**
- **ఆర్పీలు పూర్ణిమ, శ్రీనివాస్**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
ఎఫ్ ఎల్ ఎస్ అనేది ఎఫ్ ఎల్ ఎన్ లో ఒక భాగమేనని లక్ష్మీదేవి పేట స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ బండి సురేష్ అన్నారు. లక్ష్మీదేవి పేట స్కూల్ కాంప్లెక్స్ సమావేశం మంగళవారం జరగగా పూర్ణిమ, శ్రీనివాసు ఆర్పీలుగా వ్యవహరించారు. అసిస్టెంట్ సెక్రటరీ సూత్రాల రవి హాజరైన ఈ కార్యక్రమంలో బండి సురేష్ మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో తెలుగు ఇంగ్లీష్ గణితం పాఠ్యాంశాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని తెలిపారు. ఉపాధ్యాయులు బోధనలో విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారి అభ్యున్నతికి పనిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కాగా కాంప్లెక్స్ ఉపాధ్యాయులకు ఎఫ్ ఎల్ ఎస్ పై ఆర్పీలు సమగ్రంగా సమర్థవంతంగా వివరించారు.




# పేసా మహోత్సవంలో పూసూర్ సర్పంచ్ దబ్బకట్ల సుమన్ పాల్గొనడం

**వాజేడు డిసెంబర్ 23 (డీడీ9 వార్త):**
కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నంలో నిర్వహించిన పేసా మహోత్సవంలో ములుగు జిల్లా వాజేడు మండలం పూసూర్ గ్రామ పంచాయితీ నూతన సర్పంచ్ శ్రీ దబ్బకట్ల సుమన్ పాల్గొన్నారు.

ములుగు జిల్లా నుంచి ఆయనను ప్రత్యేకంగా ఆహ్వానించగా, పేసా మహోత్సవానికి హాజరై కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ మహోత్సవంలో దేశవ్యాప్తంగా 10 రాష్ట్రాలకు చెందిన ఆదివాసీ గిరిజన ప్రజలు పాల్గొని తమ సంస్కృతి, సంప్రదాయాలను ప్రదర్శించారు.

ఈ సందర్భంగా ఆదివాసీ ప్రజల జీవన విధానం, గ్రామ పంచాయితీల పాలన, గ్రామాభివృద్ధిలో పేసా చట్టం అమలు, గిరిజనుల సంస్కృతి-సాంప్రదాయాలు, పూర్వకాలపు ఆటలు, ప్రత్యేక వంటకాల స్టాళ్లు ఏర్పాటు చేసి సందర్శకులను ఆకట్టుకున్నాయి.

అలాగే 5వ షెడ్యూల్ పరిధిలోని గ్రామ పంచాయితీల అభివృద్ధిపై పేసా సమ్మిట్‌లో విస్తృతంగా చర్చించినట్లు పూసూర్ సర్పంచ్ దబ్బకట్ల సుమన్ పాత్రికేయులకు తెలిపారు.

# ఆర్.జి–1 ఏరియాలో ఘనంగా సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు–2025

- **సింగరేణి పతాకాన్ని ఆవిష్కరించిన జి.యం డి. లలిత్ కుమార్**
- **ఉత్పత్తిలో ఆర్.జి–1 ఏరియా తొలి స్థానం**
- **17 ఎంఎల్‌డీ సామర్థ్య ఎస్‌టీపీ పనులు త్వరలో పూర్తి**
- **వెల్ బేబీ షో, క్రీడా పోటీల విజేతలకు బహుమతులు**
- **విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుక సందడి**

**పెద్దపల్లి బ్యూరో, డిసెంబర్ 23 (డిడి9 వార్త):**
సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు-2025 సందర్భంగా ఈ రోజు ఆర్.జి-1 ఏరియా జి.యం కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్.జి-1 ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై సింగరేణి పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా జి.యం లలిత్ కుమార్ మాట్లాడుతూ... ఆర్.జి-1 ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి ఉద్యోగులు, సూపర్వైజర్లు, అధికారులు, యూనియన్ ప్రతినిధులు, సింగరేణి ప్రభావిత ప్రాంత ప్రజలు, వారి కుటుంబ సభ్యులందరికీ సింగరేణి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్పత్తి, ఉత్పాదకత పెంపునకు ప్రతి ఒక్కరూ పట్టుదల, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని, ప్రమాదాలు లేని సింగరేణిగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ రంగ సంస్థలలో సింగరేణి అగ్రగామిగా నిలవడం గర్వకారణమని తెలిపారు. ఉత్పత్తిలో సింగరేణిలో ఆర్.జి-1 ఏరియా మొదటి స్థానంలో నిలవడం అందరి సమిష్టి కృషి ఫలితమని పేర్కొంటూ, భవిష్యత్తులో కూడా నిర్ణయించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా 17 ఎంఎల్‌డీ సామర్థ్యంతో నిర్మిస్తున్న ఎస్‌టీపీ పనులు త్వరలో పూర్తవుతాయని తెలిపారు. బొగ్గు రంగంతో పాటు థర్మల్ పవర్, సోలార్ ప్రాజెక్టులు, కీలక ఖనిజాల రంగాల్లో నూతన అవిష్కరణలకు సింగరేణి అంకురార్పణ చేయనున్నట్లు వెల్లడించారు. వేడుకలలో భాగంగా ఉత్తమ ఉద్యోగుల సన్మానం, ఉత్తమ గృహాల ఎంపిక, వెల్ బేబీ షో విజేతలు, వివిధ క్రీడా పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం జరిగింది. అలాగే వివిధ పాఠశాలల విద్యార్థులు, సేవా సభ్యులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జి.యం (క్వాలిటీ) ఆర్.జి రీజియన్ సుజాయి ముజందార్, అధికారుల సంఘం అధ్యక్షుడు బి. మల్లేష్, ఎస్.ఓ టు జి.యం చంద్రశేఖర్, ఎస్.సి.యం.ఓ డాక్టర్ అంబిక, ఎజి.యం రాంమోహన్ రావు, ఆంజనేయులు, నాగేశ్వరరావు, ప్రాజెక్ట్ అధికారి రమేష్, ఏజెంట్లు చిలుక శ్రీనివాస్, వై.ఎల్ రమేష్, అధికారులు వరప్రసాద్, జితేందర్ సింగ్, కర్ణ, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డివై పి.యం వేణు, సీనియర్ పి.ఓలు శ్రావణ్ కుమార్, హనుమంతరావు, ఫిరోజ్ ఖాన్‌తో పాటు అన్ని గనులు, విభాగాల ఉన్నతాధికారులు, మేనేజర్లు, సంక్షేమాధికారులు, సేవా సెక్రటరి బీనాసింగ్, లేడీస్ క్లబ్ సెక్రటరి శిరీష, సేవా సభ్యులు, లేడీస్ క్లబ్ సభ్యులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# మారు మూల గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు

**చర్ల, డిసెంబర్ 23(డిడి 9 వార్త)**
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, చర్ల ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్ హారిక మెడికల్ ఆఫీసర్ మలేరియా ప్రభావిత ప్రాంతాలైన కందిపాడు,క్రాంతిపురం, వెంకట చెరువు గ్రామాలలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. ఆశ కార్యకర్తలు ఇంటి ఇంటికి వెళ్లి జ్వరంతో బాధపడుతున్న వారి వివరాలు సేకరించి, జ్వరం తో బాధ పడుతున్న ఐదుగురుకి రక్త పరీక్షలు చేసి సాధారణ జ్వరంగా నిర్ధారించి వైద్యం అందించారు.

డాక్టర్ హారిక మాట్లాడుతూ దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని,



నివాస ప్రాంతాల్లో మరియు చుట్టుపక్కల నీరు నిలువకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ప్రతిరోజు కాచి చల్లార్చిన నీటినే త్రాగాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రామ్ ప్రసాద్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ గీత ,తులసి, హెల్త్ అసిస్టెంట్ ధర్మారావు, నరసింహరావు, హైమావతి, సౌజన్య, స్వరూప ఆషా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర కమిటీలో రంగోజుకు చోటు

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
ఇటీవల (ఈ నెల 20, 21) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగిన ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీలో వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయవాదులకు చోటు దక్కింది. ములుగు జిల్లా బార్‌కు చెందిన రంగోజు బిక్షపతి ని రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా, సాయిబాబా ను రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీలో ఎన్నికైన రంగోజు బిక్షపతి, సాయిబాబా మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పట్ల మేము చేస్తున్న ఉద్యమాలను గమనించి మాకు రాష్ట్ర కమిటీలో బాధ్యతలు ఇచ్చిన ఐ ఎల్ పి ఎ జాతీయ కమిటీ నాయకురాలు సుజాత కె చౌదంటే, రాష్ట్ర అధ్యక్షులు ఎన్ జె శాంసన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిని నరేందర్, నియామక కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఐ ఎల్ పి ఎ నిర్మాణం, కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ఐ ఎల్ పి ఎ ని మరింత బలోపేతం చేస్తామని అన్నారు. రాష్ట్ర కమిటీలో బాధ్యతలు స్వీకరించిన నాయకులకు ములుగు బార్ అసోసియేషన్ అధ్యక్షులు సి హెచ్ వేణుగోపాలచారి, ఐ ఎల్ పి ఎ ములుగు జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షుకు కొండి రవీందర్, మేకల అశోక్, ములుగు బార్ ఐ ఎల్ పి ఎ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బొల్లి సారంగపాణి, స్వామిదాస్ బానోతు, న్యాయవాదులు వినయ్ కుమార్, మేకల మహేందర్, సూర్యం, మహ్మద్ మన్సూర్ అలీ, కావ్య, ఓరుగంటి రాజేందర్, చిరంజీవి, విజయ్, అర్చన,



మేకల మానస తదితరులు అభినందనలు తెలిపారు.

# నాణ్యత లోపం వల్లే చెక్ డ్యాంలు కూలిపోతున్నాయి





- **చెక్ డాం నాణ్యత పైన సమగ్ర విచారణ జరిపిస్తాం**
- **నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపైన చట్టపరమైన చర్యలు**
- **ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**

**మంథని డిసెంబర్ 23 (డిడి 9 వార్త):**

నాణ్యత లోపం వల్లే మంథని మండలం అడవి సోమన్ పల్లి చెక్ డ్యామ్ కూలి పోయిందని తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంగళవారం మంథని మండలం అడవి సోమన్ పల్లి గ్రామంలోని చెక్ డ్యాంను మంత్రి శ్రీధర్ బాబు అధికారులతో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... అడవి సోమన్ పల్లి చెక్ డ్యామ్ గత ప్రభుత్వంలో నిర్మించిందని మంత్రి శ్రీధర్ బాబు గుర్తు చేశారు. చెక్ డాం నాణ్యత లేకుండా కూలి పోయిందని చెక్ డ్యామ్ చూస్తుంటే అర్థమవుతుందని మంత్రి తెలిపారు. అడవి సోమన్ పల్లి చెక్ డ్యాం కూలిపోయిన సంఘటనలో ప్రత్యక్ష సాక్షులు ఉన్నారని, సమగ్ర విచారణలో గ్రామస్తుల, ప్రత్యక్ష సాక్షుల సమక్షంలో నిజ నిర్ధారణ చేయాలని అధికారులను ఆదేశించారు. నాణ్యత లేకుండా కట్టడం వల్లే చెక్ డాం కూలిపోయి ఉంటుందని, గత ప్రభుత్వం కమీషన్లకు ఆశపడి చెక్ డ్యామ్ నాణ్యతను గాలికి వదిలేసిందని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం నిర్మించిన నాణ్యతలేని కాళేశ్వం ప్రాజెక్ట్, మంథని నియోజకవర్గంలోని చెక్ డాంల వల్ల ఎన్ని పొలాలు బాగుపడ్డాయో, ఎవరు లాభపడ్డారు ప్రజలందరూ గమనిస్తున్నార ని ఆయన పేర్కొన్నారు. ఎవరికోసం చెక్ డ్యాంలు నిర్మించారో, ఎవరి లాభం కోసం, ఎవరి కమిషన్ల కోసం నాణ్యత లేకుండా నిర్మాణం చేపట్టారు సమగ్ర విచారణ చేపట్టిన తర్వాత వివరిస్తామని, ఎవరిని వదిలి పెట్టే ప్రసక్తి లేదని ఆయన స్పష్టం చేశారు. అధికారులు ఎలాంటి ఒత్తిడి లేకుండా చెక్ డ్యాం నాణ్యత పైన సమగ్ర విచారణ జరిపి త్వరగా రిపోర్టు సమర్పించాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సంబంధిత అధికారులతో సమగ్ర విచారణ అనంతరం వివరాలు వెల్లడిస్తామని ఆయన వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే రైతుల ప్రభుత్వమని, రైతు పక్షపాతి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు ఏ విధంగా లాభపడాలో ఆలోచనతో ముందుకు వెళ్తామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక సర్పంచ్ గట్టు దామోదర్, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎన్నికల కోఆర్డినేషన్ సభ్యులు, న్యాయవాది శశిభూషణ్ కాచే, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, నాయకులు సెగ్గం రాజేష్, ఉప్పట్ల శ్రీనివాస్, తొట్ల తిరుపతి యాదవ్, మంథని సత్యం, యువజన విభాగం మండల అధ్యక్షుడు శ్రీకాంత్, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి ఆరేళ్ళి కిరణ్ గౌడ్ పాల్గొన్నారు



# పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు గ్లాసుల పంపిణీ

**చిట్యాల డిసెంబర్ 23 (డి డి 9 న్యూస్)**

చిట్యాల మండలం వెంకట్రావుపల్లి (సి) గ్రామానికి చెందిన బీరవోలు వేణుగోపాల రెడ్డి కుటుంబం చిట్యాల గ్రామ ఉన్నత పాఠశాల లో చదువుతున్న పేద విద్యార్థుల మధ్యాహ్న భోజనం కొరకై ప్లేట్లు,గ్లాసుల పంపిణీ చేపట్టడం జరిగింది. ఉపాధ్యాయులు చెప్పినట్లుగా బాగా చదువుకొని జీవితంలో గొప్పగా రాణించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి మాట్లాడుతూ వేణుగోపాల రెడ్డి కుటుంబం పేద విద్యార్థుల కోసం ప్లేట్లు గ్లాసుల పంపిణీ చేపట్టడం అభినందనీయమని మనం ఎక్కడ ఉన్నా మన దేశం కోసం మన ప్రాంత బాగు కోసం ఆలోచించడం నిజంగా ప్రశంసనీయమని పాఠశాల తరుపున వారి దాతృత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరళాదేవి,సదయ్య,ఉస్మాన్ అలీ, కూచనపల్లి శ్రీనివాస్ ,రాంనారాయణ, సుజాత, శంకర్ బుజ్జమ్మ ,వార్డు మెంబర్ తౌటం నవీన్ ,గ్రామస్తులు పైడిపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు

# మద్యం దుకాణాలను జనావాసాలకు దూరంగా తరలించాలి

**చిట్యాల డిసెంబర్ 23 ( డిడి 9 న్యూస్ )**

మండల కేంద్రంలోని వైన్ షాపులను కిలోమీటర్ దూరంకు తరలించాలని వీ సి కె యూత్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు అంబాల అనిల్ కుమార్, తెలంగాణ రాజ్యాధికార పార్టీ రవి పటేల్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో విద్యార్థులు మద్యా నికి బానిసలు అవుతున్న సందర్భంగా అంబేద్కర్ సెంటర్లో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో సుమారు కిలోమీటర్ దూరంలో ఉండవలసిన వైన్ షాపులు,గ్రామ నడి బొడ్డులో ఉండడం వల్ల కాలేజీకి రావలసిన విద్యార్థులు మద్యపానానికి అలవాటై జీవితాలు నాశనం చేసుకుంటూ, విద్యకు దూరం అవుతున్నారని వారు అన్నారు, తక్షణమే మండల కేంద్రంలో ఉండబడిన మద్యం షాపులను ఊరుకు దూరంగా తరలించాలని డిమాండ్ చేశారు. . విద్యార్థుల జీవితాలను కాపాడాలని, వైన్ షాపు అనుమతులపై నిర్లక్ష్యం వహిస్తూ, విద్యార్థుల జీవితాలో చెలగాటమాడుతున్న ఎక్సైజ్ శాఖ అధికారులపై జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీధర్, విష్ణు, మహేష్ కుమార్, కిట్టు, సిద్దు, చింటూ, మహేష్ పాల్గొన్నారు




# ఉత్తమ రైతు మూల పూరషోత్తం రెడ్డి కీ సన్మానం

- **రైతు లేనిదే రాజ్యం లేదు**
- **చిన్న ఓదాల సర్పంచ్ నాగుల శారద-రాజయ్య**

**మంథని, డిసెంబర్-23, (డిడి 9 వార్త);**

రైతు లేనిదే రాజ్యం లేదని రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని ప్రముఖ సామాజిక కార్యకర్త బెజ్జంకి డిగంబర్ అన్నారు. మంగళవారం జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా మంథని పట్టణంలో విద్యార్థి నాయకుడు బెజ్జంకి డిగంబర్ ఆధ్వర్యంలో మంథని పట్టణానికి చెందిన రైతు నాయకుడు , ఉత్తమ రైతు మూల పురుషోత్తం రెడ్డిని ఘనంగా శాలువతో సన్మానించారు.ఈ సందర్భంగా డిగంబర్ మాట్లాడుతూ రైతులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై అలాగే ప్రభుత్వాలపై ఉందన్నారు. రైతులను గౌరవించడం మన అందరి బాధ్యత అని అన్నం పెట్టే అన్నదాతలను కాపాడుకోవాలని ఆయన పేర్కొన్నారు. రైతులకు సెలవు అనేది ఉండదని, ఒకవేళ రైతులు సెలవు పెట్టినట్లయితే దేశం అభివృద్ధి చెందదన్నారు. అన్నదాతలకు అందరం అండగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న ఓదాల సర్పంచ్ నాగుల రాజయ్య శారద,నాయకులు ముత్యాల స్వరూప ,రాజేష్, మోత్కు అశోక్, మిట్ట రాజు, ముత్యాల లక్ష్మయ్య, లింగాల మల్లేష్, విజయ్ కుమార్, సిద్ధి శ్రీనివాస్ లతోపాటు రైతులు పాల్గొన్నారు.





# స్వర్గీయ మాజీ ప్రధాని పీవీ నరసింహా రావుకు ఘన నివాళ్లు

- **ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**

**మంథని, డిసెంబర్-23, (డీడీ 9 వార్త)**

మంథని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ పీవీ నరసింహా రావు వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొని పీవీ నరసింహా రావు చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.....దేశాన్ని ఆర్థిక సంస్కరణల దిశగా నడిపించిన దూరదృష్టి కలిగిన నేతగా పీవీ నరసింహా రావు చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. క్లిష్ట పరిస్థితుల్లో దేశాన్ని స్థిరత్వం వైపు నడిపించి, స్వేచ్ఛాయుత ఆర్థిక విధానాలకు బలమైన పునాది వేశారని పేర్కొన్నారు. బహుభాషావేత్తగా, పండితుడిగా, రచయితగా పీవీ నరసింహా రావు భారత మేధస్సుకు ప్రతీకగా నిలిచారని తెలిపారు. వారి దూరదృష్టి, సేవాభావం తరతరాలకు మార్గదర్శకమని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న, కాచే శశిభూషన్, ఒడ్నాల శ్రీనివాస్, అయిలి ప్రసాద్,మంథని సత్యం, ఆకుల కిరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు పై దాడి చేసిన కాకర్లపల్లి సర్పంచ్ ను సస్పెండ్ చేయాలి

- **సర్పంచ్ ఎన్నికలో తనకు ఓటు వెయలేదని దాడి**
- **అనర్హత వేటు వేయాలని గ్రామస్తుల ధర్నా...**

**మంథని డిసెంబర్-23, (డిడి 9 వార్త);**

మంథని మండలం లోని కాకర్లపల్లి గ్రామ సర్పంచ్ కన్నెబోయిన కొమురయ్య అదే గ్రామానికి చెందిన సామాన్య రైతు పర్శవెన సమ్మయ్య ను సర్పంచ్ ఎన్నికల్లో తనకు సపోర్ట్ చేయలేదని ఉదయం తన పొలం వద్ద ఎవరు లెని సమయంలో అతని పై దాడి చెసి తీవ్రంగా దాడి చేయడం జరిగింది. ఈ విషయములో గ్రామస్తుల అందరూ కలిసి బాధితునితో స్థానిక మంథని పోలీస్ స్టేషన్ లొ పిర్యాదు చెసి అనంతరం మంథని అంబేద్కర్ చౌరస్తా లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బాధితుడు, గ్రామస్తులు మాట్లాడుతూ.... సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చెసి 24 గంటలు గడవకముందే తెల్లవారు జామున ఒక సర్పంచ్ గుండా లాగా సామాన్య రైతు పై దాడి చెయ్యడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ గా సమస్యలు పరిష్కరించాల్సిన గ్రామ సర్పంచ్ ప్రత్యక్షంగా దాడులకు దిగడం హేయమైన చర్య అని అన్నారు. నాకు వ్యతిరేకంగా గ్రామములో పనిచేసిన నీతో పాటు అందరి అంతు చూస్తానని బెదిరింపులకు దిగుతున్నాడని అన్నారు. నిన్ను ఎప్పటికైనా చంపేస్తానని హెచ్చరించాడనీ బాధితుడు ఆవేదనను వ్యక్తం చేశాడు. పోలీస్ అధికారులు ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి దాడికి పాల్పడిన సర్పంచి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.కాకర్లపల్లి గ్రామ సర్పంచ్ గా రాజ్యాంగం ప్రకారం తన విధులు



శాంతియుతంగా నిర్వహించాల్సింది పోయి రౌడీ ముఖాలగా వ్యవహరించడం గ్రామంలో ఒక సామాన్య రైతు పై తీవ్రంగా గాయపరిచిన ఇట్టి సంఘటనపై జిల్లా కలెక్టర్ స్పందించి గ్రామ సర్పంచ్ పై అనర్హత వేటు వేసి సస్పెండ్ చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బూడిద గణేష్, గ్రామస్థులు మెండే రాజయ్య,ఆకుల శ్రీనివాస్, పర్శవెన గట్టయ్య, కన్నెబోయినా ఓదెలు, ఆకుల మల్లయ్య, ఆకుల సాయి, ఎలకుర్తి మహేష్ గ్రామస్థులు ఉన్నారు.



# క్రిస్మస్ వేడుకల్లో కొత్త సర్పంచ్

**మహాదేవపూర్ డిసెంబర్ 22( డిడి 9 వార్త )**

మద్దులపల్లి గ్రామంలో మంగళవారం నాడు ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో మద్దులపల్లి సర్పంచ్ సరిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి వేడుకలు జరిపారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. క్రిస్మస్ పండుగ శాంతి, ప్రేమ, కరుణ, త్యాగం వంటి మానవీయ విలువలకు ప్రతీక అని అన్నారు. ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆదర్శమన్నారు. పరస్పర సహకారం, సహనం, సోదరభావంతో జీవించడమే క్రిస్మస్ పండుగ సందేశమన్నారు.




# పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు

**మంథని, డిసెంబర్ 23 (డిడి 9 వార్త):**

మంథని మండల పరిధిలోని సూరయ్యపల్లె గ్రామంలోని మేరీ మ్యాట్రిక్స్ పాఠశాల 29వ పాఠశాల వార్షికోత్సవ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర ఐటీ పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

# పూర్వం వెలువడినటువంటి హనుమాన్ విగ్రహాన్ని పరిశీలించిన సర్పంచ్ ఆంగోత్ రవి నాయక్

**పెద్దపల్లి జిల్లా, డిసెంబర్ 23 (డి డి 9 వార్త)**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గం గ్రామంలోని పురాతనం వెలసినటువంటి హనుమాన్ విగ్రహాన్ని పరివాహ ప్రాంతాన్ని సర్పంచ్ రవి నాయక్ పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా రవి నాయక్ మాట్లాడుతూ పురాతనం వెలసినటువంటి హనుమాన్ విగ్రహం నిత్యం వర్ధనీటితో మురికి నీటితో నిండి ప్రజలకు పూజకు వినియోగంలో లేకుండా ఉంటుందని ప్రజలు చెప్పడంతో ఆ విగ్రహ ప్రాంతానికి వరద నీరు, మురికి నీరు, ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా వచ్చే నీరు రాకుండా రాకుండా సంబంధిత అధికారులను పిలిచి ఎస్సారెస్పీ కెనాల్ కాలువ హోలును తక్షణమే మోపించాలని సూచించడం జరిగిందని దానికి స్పందించిన అధికారి తక్షణమే హోలును మూసివేస్తానని తెలపడం జరిగిందని సర్పంచ్ రవి నాయక్ తెలిపారు. అనంతరం గ్రామంలో ని వాడవాడలా తిరుగుతూ ప్రజలకు ఉన్నటువంటి, కరెంటు సమస్యలు మిగతా సమస్యలను తెలుసుకొని వీలైన సమస్యలను వెంటనే మరమ్మత్తులు చేపించడం జరిగిందనిటీ టీ టీ ఎస్ అంతర్గాం సర్పంచ్ ఆంగోతు రవి నాయక్ తెలిపారు.





# పెద్ద గొల్లగూడెంలో మండల స్థాయి విద్యా సమావేశం నిర్వహణ

**వాజేడు డిసెంబర్ 23 (డీడీ9 వార్త):**

ములుగు జిల్లా వాజేడు మండలం పెద్ద గొల్లగూడెంలోని అఘ్స పాఠశాలలో పీఎస్ లెవల్ కాంప్లెక్స్ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏఎంఓ శ్యాంసుందర్ రెడ్డి ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఎంఓ శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ, ఉడిసే ప్లస్ డేటాను సకాలంలో నమోదు చేయాలని, ఫ్లన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. విద్యార్థులతో వర్క్‌బుక్ ప్రాక్టీస్ తప్పనిసరిగా చేయించాలని, ఉపాధ్యాయులు 100 శాతం హాజరు పాటించాలని తెలిపారు. అలాగే మూడో



తరగతి విద్యార్థులకు ఫిబ్రవరి చివర లేదా మార్చి నెలలో అన్ని యాజమాన్యాల ద్వారా కామన్ టెస్ట్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ పరీక్షలకు సంబంధించి స్కర్ట్ వెబ్‌సైట్ నుంచి మాక్ టెస్ట్ పేపర్లు డౌన్‌లోడ్ చేసి విద్యార్థులకు ప్రాక్టీస్ చేయించాలని సూచించారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కేశవరావు మండల కాంప్లెక్స్ ఆర్‌పి జయేందర్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# డయాలసిస్ రోగులకు ప్రోటీన్ ఫుడ్

**చర్ల, డిసెంబర్ 23 (డిడి 9 వార్త)**

సామాజిక ఆరోగ్య కేంద్రం చర్లలో కిడ్నీ డయాలసిస్ సెంటర్ లో ప్రస్తుతం 23 మంది రోగులు వైద్య సేవలు పొందుతున్నారు. ఈ సేవలు పొందుతున్న రోగులలో అత్యధికంగా నిరుపేదలే వున్నారని, రెక్కాడితే గానీ డొక్కాడని వీరికి పౌష్టికాహారం అందించాలనే సదుద్దేశంతో రోగులందరికీ ప్రతిరోజు ప్రోటీన్ ఫుడ్ చాలా అవసరం కనుక మూడు నెలలకు సరిపడే ప్రోటీన్ ఫుడ్ ను కోడి గుడ్ల రూపంలో ప్రతీ ఒక్కరికీ వారానికి 12 కోడిగుడ్లు చొప్పున అందించాలనే మంచి ఉద్దేశంతో మీకోసం మేమున్నాం టీం ఆధ్వర్యంలో ఫండ్ రైజింగ్ పోస్టు పెట్టి సేకరించిన 25 వేల రూపాయలతో మంగళవారం ఉదయం చర్ల సీహెచ్ సీ కిడ్నీ డయాలసిస్ కేంద్రంలో కోడిగుడ్ల పంపిణీ కార్యక్రమం



ను ఆరోగ్యాధికారి సాయి వర్ధన్ ఆధ్వర్యంలో మీకోసం మేమున్నాం టీం ఛైర్మెన్ లయన్ నీలి ప్రకాష్ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ మండలంలోని పేదల పాలిట పెన్నిధిగా మీకోసం మేమున్నాం టీం సంస్థ పలు సేవా కార్యక్రమాలు చేస్తూ అందరి మన్ననలు పొందుతుందని, ఇప్పటి వరకు సుమారు కోటి రూపాయల వితరణలను మండల ప్రజలకు అందించడం జరిగిందని, సంస్థకు వెన్నుదన్నుగా నిలుస్తున్న దాతలకు శతకోటి వందనాలు తెలిపారు. ఈ బృహత్కార్యాన్ని ప్రతిపాదించిన గొట్టిపాటి శ్రీనివాసరావు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో డయాలసిస్ సెంటర్ భాద్యులు నిమ్మల భాస్కర్, ఆరోగ్యశ్రీ ఇంచార్జీ ఇందల శివ శంకర్, సంస్థ సభ్యులు దొడ్డ ప్రభుదాస్, గొట్టిపాటి శ్రీనివాసరావు, దొడ్డి సూరిబాబు, ముమ్మనేని అరవింద్, బీవీ ప్రతాప్, ఇర్ప తిరుపతిరావు, బీవీ సంపత్ , దొడ్డి తాతారావు తదితరులు పాల్గొన్నారు.

# పాలకులుగా కాదు సేవకులుగా ప్రజలకు అందుబాటులో ఉండాలి

- **గ్రామాలకు సుపరిపాలన అందించాలి**
- **సర్పంచులు బాధ్యతాయుతంగా ఉండాలి**
- **నూతన సర్పంచులకు సన్మానం చేసిన మంత్రి శ్రీధర్ బాబు**




**మంథని, డిసెంబర్ 23 (డిడి 9 వార్త);**
ఇటీవల స్థానిక సంస్థలు ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు పాలకులుగా కాదు సేవకులుగా ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంగళవారం మంథని పట్టణం నృసింహ శివ కిరణ్ గార్డెన్ లో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి శ్రీధర్ బాబు పాల్గొని నూతన సర్పంచులకు సన్మానం చేశారు. అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడుతూ.... గ్రామాలకు సుపరిపాలన అందించాలని ఆయన సూచించారు. ప్రజలందరికీ అందుబాటులో ఉండి సేవకుల వలె పనిచేయాలని తెలిపారు. ఎల్లప్పుడు సర్పంచులు బాధ్యతాయుతంగా ఉండాలని, సర్పంచ్ పదవి గ్రామంలో అత్యుత్తమైనదని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. గ్రామానికి ప్రథమ పౌరుడు సర్పంచ్ అని, ప్రథమ పౌరుడికి గ్రామం పైన పూర్తి అవగాహన ఉండాలని ఆయన పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజల్ని కలుపుకుంటూ ప్రజలకి సుభిక్షమైన పరిపాల అందించే విధంగా ముందుకెళ్లాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారిని గుర్తించి పథకాలు అందేలా కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. గత రెండున్నర సంవత్సరాలుగా గ్రామీణ వ్యవస్థ పరిపాలనకు దూరమైందని, నూతనంగా ఎన్నికైన సర్పంచులు ప్రజలందరినీ తమ కుటుంబ సభ్యుల వలె భావించాలని ఆయన సూచించారు. నూతనంగా గెలిచిన సర్పంచ్ లకు పార్టీ పరంగా, ప్రభుత్వం పరంగా సహాయ సహకారులు అందిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు పోలు శివ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎన్నికల కోఆర్డినేషన్ సభ్యులు, న్యాయవాది శశిభూషణ్ కాచే, నాయకులు సేగ్గం రాజేష్, తొట్ల తిరుపతి, ఉప్పట్ల శ్రీనివాస్, మంథని సత్యం, యువజన విభాగం మండల అధ్యక్షుడు సాధుల శ్రీకాంత్, పట్టణ అధ్యక్షుడు పెంటరి రాజేందర్, జిల్లా మీడియా ఇన్చార్జి ఆరేల్ళి కిరణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# అణువిద్యుత్ రంగంలో ప్రైవేటు భాగస్వామ్యాన్ని నిరసిస్తూ ధర్నా..

- **ధర్నాలో పాల్గొన్న టి జి పి ఇ (తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్) జెఎసి**



**మణుగూరు.డిసెంబర్ 23 (డి డి 9వార్త)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు లోని భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (బి టి పి ఎస్) నందు మంగళవారం నాడు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.అణువిద్యుత్ రంగంలో ప్రైవేటు భాగస్వామ్యాన్ని నిరసిస్తూ టిజిపిఇ (తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్) జెఎసి ఆధ్వర్యంలో బిటిపిఎస్ లో సుమారు గంట పాటు జరిగిన ఆందోళన కార్యక్రమంలో విద్యుత్ ప్రైవేటీకరణను నిరసిస్తూ ఉద్యోగులు నినాదాలు చేశారు. ఆందోళన కార్యక్రమాన్ని ఉద్దేశించి జె ఎ సి కన్వీనర్ ఎస్.శ్రీనివాస్ రెడ్డి ప్రసంగించారు. దేశ ప్రగతి లో కీలక భాగస్వామ్యంగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం సరైన చర్య కాదని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ భద్రత తో ముడిపడి ఉన్న అణు ఇంధన రంగాన్ని కూడా ప్రైవేటీకరించాలనుకోవడం ప్రమాదకరమని అభిప్రాయపడ్డారు.అణువిద్యుత్ కేంద్రాల్లో ప్రైవేటు భాగస్వామ్యాన్ని కల్పిస్తూ పార్లమెంట్ లో బిల్లు తెచ్చారని పేర్కొన్నారు. ఈ తరహా కేంద్ర ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా దశల వారీగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

డివిజనల్ ఇంజినీర్ బి. భీమ్యా మాట్లాడుతూ.. విద్యుత్ సవరణ చట్టం 2025ను ఉద్యోగులందరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యుత్ ఉద్యోగులందరూ ఐక్య ఉద్యమం చేయాలని పేర్కొన్నారు.

ఈ ఆందోళన కార్యక్రమంలో తెలంగాణ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్(టిజిపిఇఎ) జెన్ కో అడిషనల్ సెక్రటరీ బి.రవిప్రసాద్, టిజిపి ఏఈఏ బ్రాంచి కార్యదర్శి నరేష్, కార్మిక సంఘం 1535 అధ్యక్షులు వి.ప్రసాద్, కార్మిక సంఘం 1104నాయకులు వెంకట్రామ్, తెలంగాణ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ (టిడిఈఏ) నాయకులు వి. అనిల్ ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు సి. రమణ, హెచ్. రవితేజ, కె. ముకుంద్, జి. సాయిరాం కార్మిక సంఘం నాయకులు ఆర్.రామచందర్, టి.శోభన్, బి.శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

# చౌప్పకట్లపాలెం గ్రామంలో గేదెల షెడ్ నిర్మాణంపై అవగాహన కార్యక్రమం

- **సర్పంచ్ కాటేపల్లి అశ్విని అధ్యక్షతన**




**బోనకల్,డిసెంబర్ 23,(డీడీ9 వార్త):**
మండల పరిధిలోని చౌప్పకట్లపాలెం గ్రామంలో ఇందిరా మహిళా డైరీ పథకంలో భాగంగా గేదెల షెడ్ నిర్మాణం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ కాటేపల్లి అశ్విని అధ్యక్షతన జరిగిన లబ్ధిదారుల సమావేశంలో టెక్నికల్ అసిస్టెంట్ మాతంగి సురేష్ నిబంధనలు వివరించారు. మధిర నియోజకవర్గం పరిధిలోని ఐదు మండలాల్లో ఒక్కో మండలానికి కోటి రూపాయలు చొప్పున ఈ పథకం కోసం నిధులు మంజూరు అయ్యాయన్నారు. నిబంధనల మేరకు నిర్మాణం పూర్తి చేసుకున్న వారికి రెండు రోజుల వ్యవధిలో 62వేల రూపాయలు చెక్ చేస్తారన్నారు. మరో 12వేల రూపాయలు ఉపాధి హామీ పథకం ద్వారా లభిస్తాయని ఆ నిధులు కూడా వెంటనే ఇచ్చేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామంలో 121 మంది గేదెలు పొందేందుకు లబ్ధిదారులను గుర్తించగా షెడ్ నిర్మాణం కోసం 14 మంది దరఖాస్తు చేసుకోగా అందరికీ మంజూరు చేసినట్లు తెలిపారు. మిగతా వారికి కూడా గ్రామ పంచాయతీ ద్వారా దరఖాస్తు చేసుకుంటే షెడ్ లు మంజూరు చేస్తామన్నారు. ఉపసర్పంచ్ పల్లా కొండలరావు మాట్లాడుతూ షెడ్ లు నిర్మాణంలో రైతుల సూచనలు, సలహాలు తీసుకుని ఆంధ్రప్రదేశ్ లో మాదిరిగా మార్పులు చేయాలని, షెడ్ నిర్మాణం కోసం ఇచ్చే ఎమౌంట్ ను పెంచాలని కోరారు. మూడవ వార్డు సభ్యులు బోయినపల్లి పున్నయ్య, సిపిఎం గ్రామ కమిటీ కార్యదర్శి చలమల అజెయ్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ దారెల్లి రమేష్, పంచాయతీ అసిస్టెంట్ కొత్తపల్లి రమేష్, లబ్ధిదారులు బోయినపల్లి నవీన్, వడ్డెబోయిన వంశీ, సరస్వతి,శీలం వెంకటేశ్వర్లు,బోయినపల్లి నాగరాజు, రాము తదితరులు పాల్గొన్నారు. గేదెల షెడ్ నిర్మాణంలో నిబంధనల్లో లోపాలపై లబ్ధిదారులు అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ నిబంధనలు గేదెలను కాపాడేలా లేవని, నిబంధనలు రైతులకు అనుగుణంగా మార్చాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలని విజ్ఞప్తి చేశారు.



# ఘనంగా సెయింట్ పాల్స్ స్కూల్ 34వ వార్షికోత్సవం, సెమీ క్రిస్మస్ సంబరాలు

- **ఏజెన్సీ విద్యాభివృద్ధిలో పాఠశాల పాత్ర అభినందనీయం: ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**

**భద్రాచలం, డిసెంబర్ 23 (డిడి 9 వార్త)**
భద్రాచలంలోని ప్రముఖ విద్యాసంస్థ సెయింట్ పాల్స్ హైస్కూల్ 34వ వార్షికోత్సవం మరియు సెమీ క్రిస్మస్ వేడుకలు మంగళవారం పాఠశాల ప్రాంగణంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**ఏజెన్సీలో విద్యా సేవలు అమోఘం**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతంలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో సెయింట్ పాల్స్ పాఠశాల కృషి మరువలేనిదన్నారు. ముఖ్యంగా డాక్టర్ పాల్రాజు, బిషప్ కటాక్షమ్మలు ఈ ప్రాంత విద్యాభివృద్ధికి చేసిన సేవలను ఆయన కొనియాడారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తూ ఎంతోమందిని ఉన్నత శిఖరాలకు చేర్చడం అభినందనీయమని పేర్కొన్నారు.

**34 ఏళ్ల ప్రస్థానం - ఉన్నత లక్ష్యాలు**

పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ కె. అబ్రహం, ప్రిన్సిపాల్ కె. రాధామంజరి మాట్లాడుతూ.. గత 34 ఏళ్లుగా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడుతున్నామని తెలిపారు. తమ పాఠశాలలో చదివిన విద్యార్థులు నేడు వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడటం గర్వకారణంగా ఉందన్నారు. విద్యార్థుల్లో సేవా భావాన్ని పెంపొందించడమే లక్ష్యంగా యాజమాన్యం కృషి చేస్తోందని వివరించారు.

**సందడిగా సాంస్కృతిక ప్రదర్శనలు**

అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. క్రిస్మస్ గీతాలు, నృత్య రూపకాలు వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గత విద్యా సంవత్సరంలో విద్య, క్రీడలు మరియు ఇతర అంశాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రతిభా పురస్కారాలు, మెమెంటోలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఎస్. రాజేష్, డాక్టర్ కె. అలీనా శాంతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భద్రాచలం పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలి

- **సర్పంచ్ పూనెం కృష్ణ ను అభినందించిన షేక్ అజీమ్**



**భద్రాచలం డిసెంబర్ 23 ( డిడి9 వార్త )**
పుష్కరకాలం తర్వాత ఏర్పడ్డ పాలకమండలి రాజకీయాలకు అతీతంగా భద్రాచలం పట్టణాన్ని సమగ్ర అభివృద్ధి చేయాలని రోటరీ క్లబ్ ఎలెక్ట్ ప్రెసిడెంట్ షేక్ అజీమ్ కోరారు. మంగళవారం భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూణ్యం కృష్ణ దొరను షేక్ అజీమ్ బృందం సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా అజీమ్ మాట్లాడుతూ 20 మంది పాలక సభ్యులను కలుపుకొని భద్రాచలం అభివృద్ధికి సర్పంచి కృషి చేయాలని కోరారు. గతంలో వార్డ్ నెంబర్ గా పనిచేసిన అనుభవం ఉన్న పుణ్యం కృష్ణ సర్పంచిగా గెలవటం ఈ ప్రాంతానికి ఎంతో ఉపయోగకరమని అజీమ్ అభిప్రాయపడ్డారు. పట్టణంలోని 20 వార్డులు పరిధిలో పారిశుధ్య సమస్యలు తీవ్రంగా ఉన్నాయని నివాస ప్రాంతాలలో యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు చేపట్టి దోమల నుండి ప్రజలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో విష్ణు మెడికల్ షాప్ అధినేత సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు అసౌకర్యం కలగకుండా ముక్కోటి బందోబస్తు నిర్వహించాలి

- **రోడ్డు ప్రమాదాల నివారణకు నిత్యం వాహన తనిఖీలు చేపట్టాలి**
- **నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశం**






**భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 23 (డి డి9 వార్త )**

భద్రాచలంలో ఈ నెల 29, 30 తేదీల్లో నిర్వహించనున్న శ్రీ సీతారామచంద్రస్వామి వారి తెప్పోత్సవం, ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పోలీసు అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన నేర సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.

**ఉత్సవాలకు పకడ్బందీ ప్రణాళిక**

ముక్కోటి ఉత్సవాల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు బందోబస్తు ప్రణాళికను రూపొందించాలని ఎస్పీ సూచించారు. ఇతర శాఖల సమన్వయంతో భక్తులకు ఇబ్బంది కలగకుండా చూడాలని, ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలాలు, రూట్ మ్యాప్‌లను సిద్ధం చేయాలని ఆదేశించారు.

**ప్రమాదాల నివారణే లక్ష్యం**

సంవత్సరం చివరలో రోడ్డు ప్రమాదాలు పెరిగే అవకాశం ఉన్నందున, జిల్లావ్యాప్తంగా నిత్యం వాహన తనిఖీలు చేపట్టాలని ఎస్పీ స్పష్టం చేశారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించాలి. ప్రమాదాలు జరిగే 'బ్లాక్ స్పాట్స్'ను గుర్తించి నివారణ చర్యలు తీసుకోవాలి. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలు నిరంతరం రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలి.

**నేరాల నియంత్రణ - పెండింగ్ కేసుల పరిష్కారం**

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన దర్యాప్తు చేసి బాధితులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పోక్సో కేసుల్లో నిందితులకు త్వరగా శిక్ష పడేలా సాక్ష్యాధారాలను సేకరించాలన్నారు. గంజాయి అక్రమ రవాణా, మట్కా, క్రికెట్ బెట్టింగ్, కోడిపందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని హెచ్చరించారు.

**అవగాహనతోనే సైబర్ నేరాలకు చెక్**

సామాన్య ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ తెలిపారు. షీ టీమ్స్, భరోసా కేంద్రాల ద్వారా మహిళలకు భద్రత కల్పించాలని సూచించారు. నేరాల నియంత్రణలో భాగంగా ప్రతి గ్రామం, పట్టణాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుపై దృష్టి సారించాలన్నారు.

**ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసలు**

ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో మరియు విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ రోహిత్ రాజు ఈ సందర్భంగా ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామీ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్, ఐటీ సెల్ సీఐ రాము మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



# క్రీడలతో శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత

- **ట్రైబల్ మ్యూజియం అవుట్‌డోర్ బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభించిన ఐటిడిఏ పీఓ బి. రాహుల్**

**భద్రాచలం, డిసెంబర్ 23 (డిడి9 వార్త)**

క్రీడలు శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతతతో పాటు మేధాశక్తి పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

మంగళవారం రాత్రి భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియం ఆవరణలో ట్రైబల్ మ్యూజియం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అవుట్ డోర్ బ్యాడ్మింటన్ క్రీడలను ఆయన ప్రారంభించి, క్రీడలను తిలకించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడలలో గెలుపు -ఓటములు సహజమని, ఓడిపోయినంత మాత్రాన నిరుత్సాహపడకుండా మరింత పట్టుదలతో సాధన చేసి విజయం సాధించాలని క్రీడాకారులకు సూచించారు. ప్రతిరోజూ తమకు నచ్చిన క్రీడల్లో పాల్గొని రాష్ట్ర, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయి పోటీలలో ప్రతిభ చూపి పథకాలు, బహుమతులు సాధించాలని ఆకాంక్షించారు.

ట్రైబల్ మ్యూజియం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ బ్యాడ్మింటన్ పోటీల్లో మొత్తం 32 జట్లు పాల్గొంటున్నట్లు తెలిపారు. ప్రస్తుతం లీగ్ మ్యాచులు కొనసాగుతుండగా, డిసెంబర్ 24 బుధవారం నిర్వహించే ఫైనల్ పోటీల్లో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతిగా రూ.8,000, రెండో బహుమతిగా రూ.6,000, మూడో బహుమతిగా రూ.4,000, నాలుగో బహుమతిగా రూ.2,000తో పాటు ట్రోఫీలు అందజేయనున్నట్లు వెల్లడించారు.

ఈ బ్యాడ్మింటన్ పోటీలను గిరిజన సంక్షేమ శాఖ స్పోర్ట్స్ అధికారి గోపాల్ రావు, ఆర్గనైజర్ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ నాగేశ్వరరావు, పీడీలు, పీఈటిలు బట్ట హరికృష్ణ, ముత్తయ్య, రాంబాబు, బ్యాడ్మింటన్ క్రీడాకారులు పాల్గొన్నారు.







# నరసింహావతారంలో భద్రాద్రి రామయ్య

- **వైభవంగా అధ్యయనోత్సవాలు**
- **పురవీధుల్లో భక్తజన సందోహం**
- **స్వామివారిని దర్శించుకున్న పెనుగొండ పీఠాధిపతులు బాలస్వామిజీ**
- **నేడు వామనావతారంలో దర్శనమివ్వనున్న స్వామివారు**



**భద్రాచలం, డిసెంబర్ 23 ( డిడి9 వార్త )**

వైకుంఠ ఏకాదశీ ప్రయుక్త అధ్యయనోత్సవాల్లో భాగంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారు మంగళవారం నరసింహావతారంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా రామయ్య స్వామి మూలమూర్తులకు గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేశారు. సుప్రభాత సేవలు నరసింహావతారంలో అలంకరించి బేడా మండపంలో కొలువుదీర్చి పూజలు జరిపారు. వేద పండితులచే రెండు వందల పాశురముల ప్రంబందాలను చదివారు. నరసింహావతారంలో ఉన్న స్వామివారిని ప్రత్యేక పల్లకీపై ఆలయం నుంచి ఊరేగింపుగా కోలాట ప్రదర్శనలు, మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకొచ్చి మిథిలా స్టేడియంలో కొలువుదీర్చారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అర్చకులు అవతార విశిష్టతను వివరించారు. అనంతరం కల్యాణ మండపం నుంచి తాత గుడి వరకు తిరువీధి సేవకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. మార్గమధ్యలో విశ్రాంతి మండపంలో కొద్ది సేపు స్వామి వారు సేద తీరాక రాజవీధి ద్వారా తాతగుడి వరకు చేరుకుని అక్కడ పూజలు అందుకున్నారు. గ్రామరక్షకుడిగా స్వామివారు గ్రామ రక్షణార్థం స్వామి వారు నరసింహావతారం లో పురవీధుల గుండా తిరువీధి సేవ కొనసాగటం ఈ అవతారం ప్రత్యేకతను వేదపండితులు తెలిపారు. గ్రామంలోకి దుష్టశక్తులు రాకుండా, ఆపదలు సంభవించకుండా ఉండేందుకే నరసింహావ తారంలో స్వామివారు పట్టణంలోని పురవీధులలో సంచరిస్తారని వివరించారు. ఈ అవతారంలో రెండు ముఖాలు కలిగి ఉండి భక్తులకు దర్శనమివ్వటం ఈ అలంకార విశిష్టతని వేదపండితులు తెలిపారు. ఆ తర్వాత స్వామివారిని అంతరాలయానికి తీసుకెళ్లారు. పూజల్లో అర్చకులు, వేదపండితులు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే స్వామి వారిని పెనుగొండ క్షేత్ర పీఠాధిపతులు బాలస్వామిజి దర్శించుకున్నారు. నేడు వామనవతారంలో రామయ్య భక్తులకు దర్శనమివ్వనున్నారు.







# అనుకున్న సమయానికి మేడారం పనులన్నీ పూర్తి చేస్తాం

- **తాత్కాలిక పనులు కాకుండా శ్వాశత పనులను చేపట్టాం.**
- **200 సంవత్సరాలు చెక్కుచెదరకుండా అమ్మవార్ల పునరుద్ధరణ పనులు.**
- **ఆదివాసి గిరిజనుల మనోభావాలు దెబ్బతినకుండానే పనులు పూర్తి.**
- **రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.**

**ఎటూరునాగారం క్రైం**
**డిడి9వార్త డిశంబర్ 23**

మేడారం జాతర సందర్భంగా రాష్ట్రప్రభుత్వం చేపట్టిన పనులు రెండు వందల సంవత్సరాల కాలం పాటు చెక్కుచెదరకుండా ఉండేలా పనులు చేస్తున్నామని, అనుకున్న సమయానికి అన్ని పనులు పూర్తి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

మొక్కిన మొక్కులు తీర్చే తల్లులను దర్శించుకోవడానికి మన రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి లక్షలాదిమంది భక్తులు మేడారం చేరుకొని అమ్మవార్ల దీవెనలు పొందుతున్నారని తెలిపారు.

మంగళవారం రాష్ట్రమంత్రి ధనుసరి అనసూయ సీతక్క, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, మహబూబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్,

ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ తో కలిసి మేడారంలో శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి పనులను , సాండ్ స్టోన్ బొమ్మల లిపి చిత్రాలను, క్యూ లైన్ నిర్మాణ పనులను, గోవిందరాజు పగిడిద్దరాజుల గద్దెల నిర్మాణ పనులను , ఆలయ ఫ్లోరింగ్ పనులను , ఆలయ ప్రహరీలో వెదురు బొంగు మాదిరిగా ఉన్న స్తంభాలను,మేడారంలో చిలుకలగుట్ట రోడ్డు, స్తూపం, కన్నెపల్లి, జంపన్నవాగు, ఆర్.టి.సి. బస్ స్టేషన్ వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.

అనంతరం మేడారంలోని హరిత హోటల్ లో సంబంధిత శాఖల ఉన్నత స్థాయి అధికారులతో , గుత్తేదారులతో మేడారం జాతర అభివృద్ధి పనుల పురోగతి కూలంకశంగా సమీక్షించి దిశా నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర సమీపిస్తున్న నేపథ్యంలో ఆలయ ప్రాంగణ పనులు , రాత్రి నిర్మాణ పనులు , సివిల్ వర్క్స్ , గద్దెల చుట్టూ గ్రిల్స్ , ప్రాకారం బయటి వైపు సీసీ రోడ్లను పనులు డిసెంబర్ 31వ తేదీ లోపు , ఇతర పనులు జనవరి 5వ తేదీ లోపు పూర్తి పూర్తిచేయాలని సంబంధిత అధికారులను గుత్తేదారులను ఆదేశించారు.

ప్రధాన ద్వారం పనులు కూడా జనవరి 5వ తేదీ లోపు పూర్తిచేయాలని అధికారులు చిత్తశుద్ధితో సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఆలయ ప్రాంగణం గద్దెల పరిసర ప్రాంతాలతో పాటు ఇతర ప్రాంతాలలో కూడా త్వరితగతిన లైటింగ్ పనులను పూర్తి చేయాలని రహదారికి ఇరువైపులా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని , గద్దెలకు చేరుకునే హరిత వై జంక్షన్ నుంచి గద్దెల ప్రాంగణం వరకు సెంట్రల్ లైటింగ్ పనులను కూడా పూర్తి చేయాలని పేర్కొన్నారు. జాతర సమయంలో త్రాగు నీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత ప్రతిపాదికన వాటర్ ట్యాంకులను నిర్మించాలని అధికారులు పనులను విభజన చేసుకొని సకాలంలో నిర్దేశించిన గడువులోపు పూర్తి ఆదేశించారు.

జాతరకు వచ్చే అన్ని రహదారుల నిర్మాణం పూర్తి చేయాలని, ఐటిడిఏ ఆధ్వర్యంలో తాత్కాలిక పనులకు ప్రాధాన్యత ఇవ్వకుండా , శాశ్వత అభివృద్ధి పనులకే ప్రాధాన్యతకి ఇవ్వాలని , సుందరీకరణ కూడలిలో గ్రాస్ ప్లాంటేషన్ పనులు , రహదారికి ఇరువైపులా రెవెన్యూ ప్లాంటేషన్ మొక్కలను నాటించాలని అన్నారు. దేశవ్యాప్తంగా కోట్లాదిమంది భక్తులు వచ్చే జాతర కు సంబంధించిన కార్యక్రమాలు ప్రభుత్వం బ్రహ్మాండంగా నిర్వహిస్తుందని గతంలో కంటే కూడా 200 శాతం భక్తుల సంఖ్య ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది అన్నారు.

అధికారులు పట్టుదలతో 31వ తేదీ లోపు పనులను పూర్తి చేయాలని, భక్తుల సంఖ్య పెరుగుతున్న నేపద్యం లో పోలీస్ శాఖ ఆర్ అండ్ బి అధికారులు సమన్వయం లో పని చేయాలని, వన దేవతల ఆశీసుల తో పనులు సాఫీగా సాగుతున్నాయని మంత్రి అనసూయ సీతక్క అన్నారు.




గత జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జాతరను విజయవంతం చేయాలని ఎంపీ బలరాం నాయక్ అన్నారు

అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ గిరిజన సాంప్రదాయాలు, సంస్కృతి ఉట్టిపడే విధంగా గద్దెల ప్రాంతంలో పాలరాతి శిల్పాలచే పునరుద్ధరణ పనులు చురుకుగా కొనసాగుతున్నాయని, తక్కువ సమయంలో 100 శాతం పని చేయాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నామని వివరించారు. చిన్న చిన్న అవాంతరాలు కలుగుతున్నప్పటి వచ్చే సంవత్సరం జనవరి 5 వ తేదీ లోగా పనులు పూర్తి అవుతాయని ధీమా వ్యక్తం చేశారు. రానున్న మేడారం మహా జాతరను పురస్కరించుకొని ముఖ్యమంత్రి తో పాటు ఉప ముఖ్యమంత్రి, సహచర మంత్రులు, ప్రతిపక్ష నాయకులను ఆహ్వానిస్తున్నామని, అమ్మవార్ల దీవెనలు ప్రతి ఒక్కరిపై, దేశంపై ఉండాలని అన్నారు. అమ్మవార్లను దర్శించుకోవడానికి వచ్చే భక్తులను దేవాలయ ప్రాంగణ పునరుద్ధరణ పనులు ఎంతగానో ఆకట్టుకోనున్నాయని, నిస్వార్థంగా దైవ కార్యక్రమాలను పూర్తి చేస్తున్నామని తెలిపారు. గద్దెల ప్రాంతాలలో విశాలమైన ప్రదేశాన్ని ఏర్పాటు చేయడంతో రోడ్డు విస్తరణ పనులు చురుకుగా కొనసాగుతున్నాయని, భక్తులకు ఇబ్బందులు కలగకుండా 29 ఎకరాల భూసేకరణ చేపట్టి పనులు పూర్తి చేస్తున్నామని వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఆదివాసీ గిరిజనుల అస్తిత్వాన్ని కాపాడుతూ పనులను చేపట్టామని, పాలరాతి శిల్పాలు ఇతర ప్రాంతాల నుండి తీసుకు రావడం కారణంగానే ఆలయ పునరుద్ధరణ పనులు కొంత ఆలస్యంగా జరుగుతున్నాయని తెలిపారు. పాలరాతి శిల్పాలపై గిరిజన సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా రూపొందిస్తున్నామని, అమ్మవార్ల దయతో సకాలంలో పనులు పూర్తి అవుతాయని అభిప్రాయపడ్డారు. రాబోయే తరాల వారికి అమ్మవార్ల చరిత్రలు తెలిసే విధంగా శిల్పాలను ఏర్పాటు చేస్తున్నామని, స్వస్తిక్ ఏర్పాటు విషయంలో గిరిజనుల సాంప్రదాయ ప్రకారంగా ఏర్పాటు చేస్తున్నామని దీనిపై ఎవరు రాద్ధాంతం చేయవద్దని కోరారు. పకృతి దైవాలుగా భావించి సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు ల గొట్టు , గోత్రాల ప్రకారం పనులు చేస్తున్నామని, తామంతా ఒక టీం గా పనిచేస్తూ జాతరను విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. మహా జాతరను పురస్కరించుకొని ప్రతి గడప గడప నుండి భక్తులు వచ్చి అమ్మవార్ల దీవెనలు పొందాలని కోరుతూ, జాతర విశిష్టతపై పాత్రికేయులు సైతం ప్రచారం చేయాలని కోరారు.

ఈ సందర్భంగా ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ మహా జాతరను పురస్కరించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి కోట్లాది రూపాయలతో పనులు చేపట్టడం అర్శించదగ్గ విషయమని కొనియాడారు.

